Chandrikain Kathai

# చంద్రిక కథ

తమిళ మహాకవి

## సుబ్రహ్మణ్య భారతి

అరవంలో వ్రాసిన అసంపూర్ణ నవల



తెలుగు సేత

## గోపాల - కృష్ణ - రాఘవన్

# చంద్రిక కథ

తమిళ మహాకవి

## సుబ్రహ్మణ్య భారతి

అరవంలో వ్రాసిన అసంపూర్ణ నవల

తెలుగు సేత

## గోపాల - కృష్ణ - రాఘవన్

ప్రచురణ

కావ్య
పబ్లిషింగ్ హౌస్

**CHANDRIKA KATHA**
by
**SUBRAHMANYA BHARATI**

★

A Telugu rendering of Subrahmanya Bharati's
unfinished novel in Tamil
with notes and introduction

★

Translated by
**Gopala - Krishna - Raghavan**

★

**ISBN : 978-81-924570-6-2**

★

Price : **Rs. 80/-**

★

Published by
**Kavya Publishing House**
H.No. 12-13-830/13/B, Flat No. 103, SSR Apartments,
Gokul Nagar, Tarnaka, Secunderabad - 500 017.
email : kavyaph11@gmail.com

★

Publishing : December, 2012

★

Distributors
**Visalandhra Publishing House**
Vignana Bhavan, 4-1-435, Bank Street, Hyderabad.
Phone : 040-24744580

★

**Navodaya Book House**
Opp. Arya Samaj Mandir, Kachiguda, Hyderabad.
Phone : 040-24652387

★

*Printed at : Charita Impressions, Hyderabad. Ph: 040-27678411*

# అంకిత పత్రం

నార్లగారు కేంద్రసాహిత్య అకాడమీ పక్షంగా
కందుకూరి వీరేశలింగం జీవిత సాహిత్యాలను గూర్చి
1968లో ఇంగ్లీషులో పుస్తకం వ్రాయకుండా వుంటే -
తమిళంలో ఈ నవల వొకటి వుందని ప్రత్యేకంగా పేర్కొంటూ
ఇంగ్లీషు 'స్వరాజ్య' పత్రికలో శ్రీమతి ప్రేమానందకుమార్ సమీక్షచేసి
వుండేవారుకాదు -

ఆ పుస్తకాన్నీ, సమీక్షనూ **బంగోరె** చూడకుండావుంటే
ఇప్పట్లో ఈ నవల
ఈ రూపంలో
తెలుగు వెలుగు చూచి వుండేదికాదు -
ఈ నవల ప్రచురణకు ప్రధానమైన ప్రేరణ
నార్లగారి అనర్ఘమైన ఆ ఇంగ్లీషు గ్రంథమే
గనుక ఆయనకే దీన్ని అంకితమిస్తున్నాను.

**- బం గో రె**

# విషయ సూచిక

**చంద్రిక కథ : బంగోరె** - *సన్నిధానం నరసింహశర్మ* 5

**బంగోరె** - *సి.వి. సుబ్బారావు* 9

**లోకకథానాయకుడు వీరేశలింగం** - *కె.వి. రమణారెడ్డి* 12

**తమిళదేశపు తపఃఫలం సుబ్రహ్మణ్య భారతి** -
*డా॥ చల్లా రాధాకృష్ణ శర్మ* 18

**ముందుమాటలు** - *బంగోరె* 25

**చంద్రిక కథ (నవల)** 55

# చంద్రిక కథ

## 1

పొదియ కొండలసానువుల్లో 'వేలాంగుడి' అనే సుందరమైన కుగ్రామం - దగ్గర్లోనే చిన్న నది; చుట్టూ నీలికొండలు, తిప్పలు; వూరినిండా తోటలు; వేకువజాము మొదలు సాయంత్రం దాకా ఎల్లవేళలా వీనులవిందు చేసే పక్షుల కిలకిలారావాలు - ప్రకృతి సౌందర్యం వుట్టిపడ్తున్నట్లుంటుంది ఆ గ్రామం.

ఊరికి పడమటగా అల్లంత దూరంలో నదీతీరం. అక్కడ వొక బ్రాహ్మణ అగ్రహారం. ఆ అగ్రహారం వీధుల్లో పక్షులవలెనే పిల్లలు కిలకిలమంటుంటారు. పక్షుల మధ్యన పెరగడంవల్లనేమో ఆ బాల బాలికలకూ మధురమైన స్వరాలే వచ్చాయి - కోకిలస్వరాల వలె, చిలుక పలుకులవలె కర్ణపేయంగా ముద్దుగొల్పుతుంటాయి.

ఆ అగ్రహారం పడమటవైపున తూర్పుముఖంగా శ్రీకృష్ణుని కోవెల వుంది. ఎదురుగా పచ్చిక బయళ్లు - అక్కడ ఆవులు, గాడిదలు యథేచ్ఛగా మేస్తూ వుంటాయి. ఆవులు శ్రీకృష్ణుని సమ్ముఖంగా పడుకొని, స్వామిపై దృష్టినిల్పి జపం చేస్తున్నట్లు మౌనంగా నెమరు వేస్తుంటాయి. వాటిపై కాకులు కూర్చుని ముక్కులతో పొడుస్తుంటాయి. ఒకొక్కప్పుడు కాకులు ఆవుల కళ్లను పొడుస్తున్నట్లభినయిస్తూ పొద్దుపుస్తుంటే చెట్లపై నుండి ఇతర పక్షిజాలం ఆశ్చర్యంతో వీక్షిస్తుంటుంది.

ఆ అగ్రహారం స్త్రీలు లోకసుందరులు, పురుషులు సద్గుణరాసులు కానీ నిరుపేదలు. పిత్రార్జితంగా వచ్చిన కొద్దిపాటి చేలు, తోటలే వారి ఆస్తిపాస్తులు. ఈ ఆస్తులమీద వచ్చే వరుమానం నిత్యభోజనాదులకే చాలదు. ధోవతులు, చీరలు, రవికలు, పావళ్లు కొనేందుకు; చోళ - వుపనయన - వివాహ - ఋతుస్నాన - ఋతుశాంతి - సీమంతాలు, పండగలు - పబ్బాలు, ఉత్సవాలు - జాతర్లకు డబ్బు దండగౌతుండేది. ఆ ఊరి గృహస్థులు - తమ భూవసతులు క్రమంగా కరిగిపోయి వరుమానం తగ్గిపోతూ, దారిద్ర్యం పెరిగిపోతున్నందువల్ల దిగులుతో జీవనం జరుపుతుండేవారు. అయితే వారి పిల్లలకు మాత్రం పెద్దల్లో ఉండే భీతీ మనోవ్యాకులతలు తెలిసేవి కావు; అట్లనే అక్కడి పక్షిజాలానికి కూడా; ఆ కృష్ణాలయం ఎదుట మేసే ఆవులకూ, గాడిదలకూ ఏ చీకూ చింతా ఉండేది కాదు. వాళ్లంతా ఎప్పుడూ ఆ దట్టమైన గడ్డిబయళ్లలో తిరుగాడుతూ ఆనందంగా పాటలతో ఆటలతో అల్లారుముద్దుగా ఉండేవారు.

ఆ అగ్రహారంలో అందరికన్నా నిరుపేద మహాలింగయ్య, కుటుంబం పెద్దది, ఇల్లు ఇరుకైనది. ముసలి తల్లిదండ్రులు, వితంతువైన చెల్లెలు, ముప్పయి సంవత్సరాల

వయసు గల భార్య, అయిదుగురు కూతుళ్లు - యిదీ వారి కుటుంబ జనాభా. పైగా ఆ ఇల్లాలుకు ఆరో పురుడు కూడా సమీపిస్తున్నది.

వీళ్లందరికీ భోజనం కావాలి. మహాలింగయ్యకు ఆస్తి నాస్తి. యవ్వనోత్సాహమూ, ఎట్లయినా ధనం ఆర్జిస్తామనే నమ్మకమూ ఆయన్ను వదిలి చాలాకాలమైంది. ఇంతలో బిడ్డల బరువు బాధ్యతలు, భార్యపటుత్వం తగ్గుదల, ముసలివాళ్ల వ్యాధిబాధలు, అనాథైన యవ్వనవతి చెల్లెలి కష్టమూ - వీటితో మహాలింగయ్య మనసు సతమతమై శిరోజాలు హంసవర్ణమైనాయి. శరీరం డసిలిపోయింది. బలహీనుడై వంగిపొయ్యాడు. కండ్లు గుంటలు పడ్డాయి. ముఖం పీల్చుకుపోయింది. తన చిన్ననాట అనుభవించిన శృంగారరసంచేత మేహవ్యాధి ఎక్కువై, వళ్లంతా పొడలు వ్యాపించాయి.

ఈ దశలో వొక మార్గశిరరాత్రినాడు ఆకాశమంతా మబ్బులు గమ్మాయి, నక్షత్రాలు అదృశ్యమయ్యాయి. ఘోరుమని వాన, రివ్వుమని సుడిగాలి ఉగ్రరూపందాల్చి ఆ ఊరును హోరుమనిపించాయి. రెండు నిమిషాల కొకసారి ప్రపంచం పగిలేటట్లు మేఘగర్జనలు, చెట్లు విరిగి కింద పడ్తున్న భీకర శబ్దాలు, తోటలన్నీ సర్వనాశనమైనాయి. వీధుల ఎలపొనా రాళ్లగుట్టలు.

ఇంతటితో ఆగక భూమి కంపించడం మొదలుపెట్టింది. ఆ అగ్రహారం ఇళ్లు పాతవి. ఒక్క పెట్టున అన్నీ చిందరవందరై పోయాయి. ప్రజలు నిరాశ్రయులై పోయారు.

మహాలింగయ్య ఇంటి వసారా మాత్రం ఎట్లనో నిల్చింది. ఇంటి నడవలో ఉన్న ముసలి దంపతులు, మహాలింగయ్య, వారి ఐదుగురు ఆడకూతళ్ళపై ఇల్లు అమాంతం కూలబడింది. ఆ క్షణాన్నే వారంతా చచ్చి పచ్చడైపొయ్యారు. వాకిట వసారాలో ఆసన్న ప్రసవయైన అయ్యగారి భార్య, ఆమెకు తోడుగా బాల వితంతువు మాత్రం ఉండిపొయ్యారు.

రాత్రి ఏడు గంటలకు ప్రారంభమైన గాలివాన వేకువజామున నాలుగ్గంటలదాకా వీర విహారం చేసింది. చివర భూకంపంతో పరిసమాప్తమైంది. తర్వాత అరగంటలో అంతా శాంతించింది. తెల్లవారింది. అనాథ అయిన విశాలాక్షి వీధిలోకి పోయి చూసింది - ఇండ్లేమీ లేవు, నుగ్గునుగ్గయిపోయి భూపతనమై ఉన్నాయి. అంతటా మానవ కళేబరాలు, పక్షి మృగప్రేతాలు పడివున్నాయి శ్మశానవాటికలో మాదిరి. వీధి నిర్మానుష్యమై బావురుమంటున్నది.

ఆమె ఆ దృశ్యాన్ని చూడలేకపోయింది. గాలివానలో బయటకు విసరివేయబడిన శవాలను మాత్రమే కళ్లతో చూడకలిగింది, కానీ ఇళ్లలోపల కూరుకునిపోయివున్న శవాలో? ఇతరుల ఇళ్ల గతి అట్లా ఉంచి తన ఇంట్లో సంగతో?

ఒక్కసారిగా ఆ రాత్రంతా జరిగిన భయోత్పాతాలు ఆమెను కలవరపెట్టినై. భూకంపం ప్రారంభమైన తడవునే - ముసలితండ్రి లబోదిబోమంటూ - "అయ్యెయ్యో,

భూమి కదిలాడుతున్నదే, మనమంతా వాకిటి వసారాలోకి పోదాం, అదే బటువైన స్థలం, వసారాలోకి తీసుకపోండి''-అని అరిచాడు. ఆ అరుపులు మాత్రం విశాలాక్షి చెవులబడ్డాయి. ఆ తర్వాత మరేమాటా వినబళ్లేదు.

వాకిట్లోని వసారాలోకి రావాలంటే మధ్యవున్న అరుగెక్కి దాటి రావాలి. ఇంట్లోనుండి వసారాలోకి మరో దారి లేదు. గోడ గూళ్లలో నుంచి ముసలాయన ఆ కేకలుమాత్రం గాలివాన భీకర ధ్వనుల్ని మించి విశాలాక్షి చెవుల్లో పడ్డాయి. కానీ వాళ్లు వసారా చేరుకోవడమనేది దుష్కరమైన పనే అని ఆమె వూహించుకొంది. వాకిలి తీసుకొని, అరుగెక్కి - ఆ హోరుమనే గాలివానలో వసారాలోకి రావడమే! అసలు తలుపులు తెరవడం సాధ్యమా?

ఒకటి రెండు క్షణాల్లో పెళపెళమంటూ ఇల్లు కూలిపడ్డం, లోపలివాళ్లు చావు అరుపులు అరవడం ఆమె చెవిన బడ్డాయి. అంతా గతించారని అర్థమైంది. తానుండే వసారా కూడా కూలిపోతుందని భయపడ్డది... క్రమంగా భూకంపం ఆగిపోయింది. గాలివాన కూడా వెలిసింది.

ఈ సంగతులన్నీ తలపోస్తూ - తన చుట్టూ కూలిపోయున్న ఇళ్ళను, చెట్లను, చచ్చి పడివున్న శవాలనూ దీనంగా చూస్తూవుంటే వసారాలో నుండి 'కువకువ'మనే శిశురోదనం వినబడ్డది. వసారాలో కొచ్చి కుతూహలంగా చూచింది. వదినెకు ఆడపిల్ల పుట్టింది.

పడకమీద వదినె గోమతి ఆసన్న మరణయై పడివుంది. విశాలాక్షే ఆ బిడ్డకు నూతన శైశవ శుశ్రూష చేసింది.

గోమతి విశాలాక్షిని దీనంగా దగ్గరకు పిల్చి - ''విశాలాక్షీ నాకిక రెండు నిమిషాలే గడువుంది. నీతో రెండు మాటలే చెప్తాను బ్రతికిందాకా ఆ మాటల్ను మర్చిపోవద్దు.

''మొదట్ది - నీవు రెండో పెళ్లి చేసుకో. విధవా వివాహం నిషేధమేమీ కాదు. స్త్రీ పురుషులిద్దరూ యముడికి లోబడ్డవారే. స్త్రీలు పురుషులకు బానిసలు కారు. వారికి భయపడ్తూ బాధలనుభవించి, దుఃఖించి, క్షీణించి నశించిపోవాల్సిన అవసరం లేదు. పురుషులు స్వార్థపరులుగా వ్రాసిన శాస్త్రాల్ని చించి పొయిలో పారెయ్. ధైర్యంగా చెన్న నగరానికి పో. అక్కడ వింతంతు వివాహాలు జరిపే సభవార్ని చేరి వారి సాయంతో చక్కని వరుణ్ణి పెండ్లాడి సుఖంగా ఉండు.

''రెండో మాట - నీవు బ్రతికి ఈ బిడ్డను పోషించు. దానికి 'చంద్రిక' అని పేరు పెట్టు'' అన్నది.

విశాలాక్షి 'సరే' అన్నది.

గోమతి పరలోకం చేరుకున్నది.

# 2

ఆ బీభత్సమైన భూకంపతాండవం సమసిపోయి మూడేళ్ళయింది.

1904 సంవత్సరం కడపటి భాగంలో, చెన్నపట్నంలోని 'స్వదేశ మిత్రన్' పత్రికాధిపతి సుబ్రహ్మణ్యయ్యర్ బొంబాయిలో జరుగనున్న భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు[1] ప్రతినిధిగా పోదలచి, ప్రయాణానికి కావల్సిన దుస్తులు, తినుబండారాలు సిద్ధపరచుకుంటుండినాడు.

ఆ రోజుల్లో తిరువళిక్కేణిలోని వీర రాఘవ మొదలి వీధిలో జి. సుబ్రహ్మణ్యయ్యర్ గొప్ప కీర్తి ప్రతిష్టలతో విరాజిల్లుతుండేవాడు. అయితే వారి నప్పుడేదో ఘోరమైన వ్యాధి ఆవరించి, శరీరమంతా ముఖమంతా జర్జరితమై ముండ్ల కురుపులతో బాధపడ్తుండేవాడు. అయినా ఆయన అసాధారణమైన ధైర్యంతో దేశ సేవా కార్యకలాపాలను నిర్వహిస్తుండేవాడు.

అవి 1904 డిసంబరు నెల మధ్యరోజులు. ఒకనాడు పొద్దున్నే ఆయన తన ఇంటి మిద్దెమీద స్వంత గ్రంథాలయంలో వాలుకుర్చీలో కూర్చొని పత్రిక చదువుతున్నాడు. ఒక ముత్తైదు - ఆయన రెండో కుమార్తె పెద్ద ఊరగాయ జాడీ వొకటి తెచ్చి వారి ముందు పెట్టింది.

సుబ్రహ్మణ్యయ్యర్ :- ఏమిటమ్మా అది, ఏముంది అందులో!

కుమార్తె :- నేత్తో తయారైన నిమ్మకాయ ఊరగాయ నాన్నా. భలే ఘాటైన కారం.

సుబ్ర :- వీటన్నిటినీ ఎట్లా మోసుకుపోవడం? మన పనివాడు వొట్టి మూర్ఖుడు - అని సణుక్కున్నాడు.

ఇంతలో మిద్దెదిగి కిందకుపోయి వచ్చిన కుమార్తె "నాయినా, ఎవరో వొక బ్రాహ్మణ వితంతువు బిడ్డనెత్తుకుని వచ్చుంది. అవసరమైన పనట. మిమ్మల్ని చూడాలట"- అన్నది.

సుబ్ర :- ఆమెకెంత వయస్సుంటుంది?

కుమార్తె :- ఇరవై ఏళ్లుంటాయేమో?

సుబ్ర :- సరే, వొక కుర్చీ తెచ్చి నా ఎదుట వేసి, ఆ అమ్మాయిని రమ్మను.

కూతురు వెంటనే కుర్చీ తెచ్చి ఆయన ముందర వేసి కిందకు దిగి పోయింది. కొద్ది నిమిషాల్లోనే - మన విశాలాక్షి, బిడ్డ 'చంద్రిక'తో మేడమీదికొచ్చి, సుబ్రహ్మణ్యయ్యర్ శిరఃకంపంతో సూచించిన ఎదుటి కుర్చీలో కూర్చున్నది.

సుబ్ర :- ఏ ఊరమ్మా?

విశా :- పొదియా పర్వత లోయల్లోని కుర్తాళం సమీపంలో వేలాంగుడి గ్రామమండీ మాది.

సుబ్ర :- ఓహో! మూడేళ్ల ముందు, ఇదే నెల్లో వొక ఊళ్లో శూద్రాదుల వీధులన్నీ

1. బొంబాయిలో కాంగ్రెసు సభలు జరిగింది 26-12-1904లో.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1769**

* * *